ఆంధ్రభూమి వారపత్రిక పెద్దకథల పోటీలో రెండవ బహుమతి పొంది


# నీ కింద పెదవి సాక్షిగా

రమేష్‌చంద్ర మహర్షి

మాలతినుండి ఉత్తరం అందుకున్న మరు క్షణం నాకు గుర్తొచ్చింది, కృష్ణచైతన్య పెదవులే!

ప్రాతిక పూ మొగ్గల్లాంటి అతడి పెదవులూ, వాటిని నేను తనివితీరా నా మునిపంటితో కొరికి లాక్కున్న క్షణాలూ... ఇన్నేళ్లు గడిచినా ఎందుకు మర్చిపోలేకపోతున్నానో అర్థంకాదు.

ఆమాత్రం అర్థం చేసుకునే తెలివితేటలే వుంటే ఇప్పటి నా జీవితం ఇలా ఎందుకు నడుస్తుంది?



ర కథ



జీవితాన్ని బహుశా జ్ఞాపకం అంత నిర్దాక్షిణ్యంగా మరేదీ శాసించదేమో!

అలాంటి జ్ఞాపకం నా మనసునీ ఆత్మనీ వడితిప్పెయ్యకముందే, జీవితంలో నేను కోల్పోయిందాన్ని మరోసారి చేజారిపోనీయక ముందే... ఒక్కసారి చైతన్యని చూడాలి... ఆఖరిసారిగా నా చైతన్యని చూడాలి...

అందుకే మాలతినుండి ఉత్తరం అందిన వెంటనే పిల్లలిద్దరినీ అమ్మా వాళ్లింట్లో వుంచి, మాలతి దగ్గరికి వెళ్తున్నాని చెప్పి బయలుదేరాను.

గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్నప్పుడు మనసంతా స్తబ్దమయిపోయి అంతగా ఏమీ అనిపించలేదుగానీ, గోదావరిలో పడవ ఎక్కబోతోంటే మాత్రం గతం తాలూకు ఆలోచనలు సాంద్రమై ఒక్కసారిగా ముప్పిరిగొనేసరికి చప్పున నా కళ్లు తడిదేరిపోయాయి.

దాదాపు ఏడేళ్ల క్రితం ఇలాగే నేనూ మాలతీ పడవలో కోనసీమకి బయలుదేరినప్పుడు... అప్పుడు తటస్థపడ్డాడు, మొట్టమొదటిసారిగా నాకు కృష్ణచైతన్య—

సాయంసంధ్య, గోదారి అలలమీద విరిగి మెరుపై, మిలమిలలాడుతోంటే, ఆ ప్రకృతికీ, గోదారి గాంభీర్యానికీ, నా మొదటి పడవ ప్రయాణానికీ ద్విగుణీకృతమైపోతున్న అనుభూతి చాలనంతో కదిలిపోతున్న నేను, ప్రక్కనున్న మాలతి అరుపుతో స్పృహలోకొచ్చాను.

"ఏయ్ మొద్దబ్బాయ్, నువ్వా.. ఎవరో అనుకున్నాను సుమా" అంటోంది, అటు తిరిగి కూర్చున్న ఓ యువకుడితో మాలతి.

అతడు వెనుదిరిగి చూడలేదు.

పడవ నడిపేవాడు కాక, మిగిలింది మేం ముగ్గురమే — అయినా అతడు పట్టనట్టు కూర్చున్నాడు.

అంతలో మాలతి నాతో అంది "అమ్మయ్య, ఈ సెలవులెలా గడుస్తాయో అనుకున్నానే సుప్రజా — మొత్తానికి దొరికాడు"

"ఎవరే పాపం" అన్నాన్నేను.

నిజంగా మరి పాపమే! మాలతి నోట్లో నోరు పెట్టడమంత సాహసం మొత్తం మా పాలిటెక్నిక్ కాలేజిలో ఏ అమ్మాయికిగానీ, కాలేజ్ బయట మా అమ్మాయిలకోసం పడిగాపులుగాచే పోకిరి మూకకిగానీ, లెక్చరర్స్‌కి గానీ లేదు!

"మా ఊళ్లో కొండమీది గుడి పూజారి కొడుకు. పేరు కృష్ణచైతన్య. కానీ నాకే పేరు నచ్చక మొద్దబ్బాయనీ, పేరు ఖాయం చేశాను" అంటూ "ఓయ్ విన్నే..." అని మళ్లీపిలిచే సరికి ఆ పిలుపులోని కమాండ్‌కి భయపడ్డాడో ఏమో మా వైపు తిరిగాడు అంతే!

మరికొన్ని క్షణాలపాటు నేను తేరుకోలేకపోయాను. అంతటి మోహనాకారాన్ని అప్పటివరకూ నేనెప్పుడూ చూడలేదు.

అతడి ముఖం వెన్నెల విరజిమ్ముతున్నట్టనిపించింది. ఒకానొక స్వప్నం సాకారమైన భావన కలుగుతున్నట్టనిపించింది. శిరిన్మేఘాల చాటునుండి అప్పుడే బయటపడి ప్రకాశిస్తున్న పున్నమి చంద్రుడిలా వున్నాడు

"ఏం పంతులూ — మంత్రాలు బాగా

...చదువుతున్నావా'' అని అడుగుతున్న ఏ ప్రశ్నకీ అతడు సమాధానం ఇవ్వకుండా మావైపు భావరహితంగా చూస్తోంటే, మాలతి నాతో ''పక్కీ మొద్దు పుచ్చకాయ్'' అంది.

మాలతి ఎన్ని మాటలన్నా చలించకుండా వున్న అతగాడి గాంభీర్యానికి, పక్కనే వున్న గోదారి తప్ప మరో ఉదాహరణ నాకు స్ఫురించలేదు. అందానికి చందనం అద్దినట్టున్న అతడి మౌనం నాకు మరింత మతి పోగొడుతుంటే, ఈ పక్కనుండి మాలతి మాటలు వినిపించి ఆశ్చర్యంగా అతడివైపు చూశాను.

''అది సరేగానీ పుచ్చకాయ్, మా ఇద్దరిలో ఎవరు అందంగా వున్నారు'' అంటోంది మాలతి.

ఆమాటలింకా పూర్తికాలేదు. అతడు చప్పున వేలుతో నావైపు చూపించాడు. ఇదీ అని అర్థంగానీ భావావేశంతో నాకు ఒక్కసారిగా వళ్లు ఝల్లుమంది.

అతడు మాలతికి రిటార్డ్ ఇవ్వడానికి ఇలా అని వుంటే వుండవచ్చుగాక... అంతకుముందు సవాలక్షమంది అబ్బాయిలు నా అందంమీద కవితలు వ్రాసి పంపవచ్చుగాక — కానీ ఆ క్షణంవరకూ నాకెప్పుడూ అలాంటి ఆనందం కలగలేదు. నాకు తెలిసి అదే నాకు తొలి స్పందన!

అది రాజుకుని, నిప్పవుతుందన్న విషయం అప్పట్లో నేను గ్రహించలేకపోయాను. తర్వాత మాలతి ఊరులో సెలవులన్నీ రోజులూ, సాయంత్రం ఐదయ్యేసరికి నేను కొండమీది గుడికి చేరుకునేదాన్ని.

''ఈ వయసులో దేవుడంటే ఎంత శ్రద్ధ తల్లీ నీకు'' అనేవాడు చైతన్య తండ్రి, అరచేతిలో తీర్థం పోశాక.

ఒకరోజు ఉదయం మంటపం అంచున నందివర్ధనం చెట్టు పక్కన కూర్చున్న నాముందు ఆయన కూర్చుంటూ,

## కమిషన్

''వెయ్యి రూపాయలకు కమిషన్ ఎంత తీసుకుంటారు'' అడిగాడు గిరి పోస్ట్‌మేన్‌ని.

''ఏదో తమ దయ. మీరెంతిస్తే అంత!'' తన ధోరిలో అన్నాడు పోస్ట్‌మేన్.

— ఎం.వి.కిరణ్ కుమార్ (విజయవాడ)



పక్కనే కూర్చుని మంత్రాలు పఠిస్తున్న చైతన్యవైపు చూసి నిట్టూర్చి "వీడినీ నీలాగే చదివించాలనుకున్నాను తల్లీ — కానీ వీడికి చదువు వంటబట్టలేదు. అసలు ఏ విషయమూ పట్టదు. ఎలా బ్రతుకుతాడో" అని వాపోతోంటే చైతన్య మా వైపు నిర్లిప్తంగా చూశాడు.

"చూశావామ్మా, ఇన్ని మాటలంటుంటే కనీసం బాధ పడడంకూడా వీడికి చేతకావడంలేదు. బాధపడనివాడు జీవితంలో పైకెలా వస్తాడు. సత్యనారాయణ వ్రతం చేయించడం తప్ప వీడికి ఏదీ చేతకాదు. ఆ నారాయణుడు ఎప్పటకి కరుణించాలి? నా పరిస్థితి చూస్తున్నావుగా"

ఆయన మాటలేమోగానీ, ఆ మాటల్లోని వాత్సల్యం నన్ను కదిలించింది. తర్వాత ప్రపంచమంటే ఏమిటో చైతన్యకు చూపించాలన్న దృఢవిశ్వయంతో అతడి చెల్లెలు సురేఖని బాగా కాకాపట్టాను.

గోదారి గట్టూ, ఇసుక తిన్నెల మధ్య సన్నగా పారే పాయలూ, కొబ్బరితోటలూ, వెన్నెల కమ్ముకున్న రాత్రులూ, విరహోవిల వీచికలూ... ఒకటికాదు, ఎన్నో... విరహంతో మనసు ఉంగచుట్టుకుపోయేందుకు ఎన్నో ఆవాహనలు! ఆచ్ఛాదనలేని ఆత్మని దహించేందుకు ఎన్నో ఆవేశాలు!!

ఒకరోజు సాయంత్రం రెల్లు పొదల మాటున కూర్చున కబుర్లు చెప్పుకుంటున్న మాకు, అప్పుడే పడుతున్న మసక చీకటిలో ఆకాశంలోని సప్తర్షి మండలం కనిపించేసరికి ఒక ఆలోచన స్ఫురించినట్లుయి 'అరుంధతి నక్షత్రం ఎక్కడుంటుంది" అన్నాను నాకు తెలియనట్లు..

చేయిసాచి, చూపుడువేలుతో చూపిస్తున్న చైతన్యకి దగ్గరగా జరిగి "ఎక్కడా?" అన్నాను. అంటూనే అతడికి మరింత దగ్గరగా జరిగితేగానీ నాకు తెలియలేదు... అతడి శరీరానికి నా శరీరం తాకేసరికి, విచిత్రమైన ఆవేశం భగ్గుమనడం!

ఒక విధంగా అది నన్ను నేను సముదాయించుకోలేని మానసికమైన వత్తిడి!

అతడ్ని పెనవేసుకుని, అల్లుకుపోయి, అక్కడే రెల్లుపొదల మధ్య కూరుకుపోవాలన్న తారాస్థాయి పీడనం!

ఎలా నిగ్రహించుకున్నానో నాకే తెలియదు.

నిగ్రహం కుదిరాక గానీ నోట మాటరాలేదు. వచ్చాక అడిగాను.

"పెళ్లయిన వెంటనే దంపతులకి అరుంధతి నక్షత్రాన్ని చూపుతారుకదా — మరి ఇద్దరు ఆడా మగా కలిసి ఆ నక్షత్రాన్ని చూస్తే వాళ్లు దంపతులకింద లెక్కకి రారా" అన్నాన్నేను.

"హిందువులుకానివాళ్లు ఈ ఆచారాన్ని పాటించరు. మరి వాళ్లంతా సవ్యంగా కాపురాలు చేసుకోవడంలేదా" అన్న చైతన్య మాటలకి నేను నిర్ఘాంతపోయాను.

తేరుకున్న తరువాత అడిగాను "మరి... మరి గుడిలో పూజలూ, మంత్రాలూ, భక్తీ ఇదంతా నటనేనా?"

అతడు క్షణంపాటు నిట్టూర్చి, "అది నటనకాదు, నా వృత్తి!" అన్నాడు లేచి నిలబడుతూ.

నేనుకూడా లేచి అతడి ముఖప్రాతికంలోకి దీర్ఘంగా చూశాను.

అప్పుడే పరచుకుంటున్న చీకటిలోకూడా అతడి కళ్లు తేజస్సులో వెలుగుతున్నాయి. కింది పెదవి ఎర్రగా మెరుస్తోంది! నేను మరి ఆలోచించలేదు. ఒక్కసారిగా నా రెండు చేతులూ అతడి చెవుల పక్కనుండి జొనిపి, బిగించి, పట్టుకుని అతడి కిందిపెదవివి నా స్వాధీనం చేసుకున్నాను.
అది...నా.... ఈ శరీరం పంచభూతాల్లో కలిసిపోయేవరకూ మరచిపోలేని అనుభవం!

చైతన్యనుండి ఎలాంటి ప్రతిచర్యా లేదు. అనుభూతితో నా శరీరంలోని ప్రత్యణువూ ప్రకంపించిపోతోంటే కాసేపటికి తెలివొచ్చి అతడికి దూరంగా జరిగి అతడివైపు చూస్తే, అతడు నిశ్చలంగా నావైపే చూస్తున్నాడు.

అంతే! అంతటి సిగ్గు, వరదలా ఎక్కడి నుండి వచ్చిందో అర్ధంకాలేదు. ఆ మరుక్షణం అక్కడినుండి ఊరివైపు పరుగెత్తాను.

చైతన్య స్నేహసాన్నిధ్యంలో మా శెలవులు వేగంగా గడిచిపోయాయి.

ఆ మర్నాడు పది గంటలకు మా ప్రయాణం.

తెలతెలవారుతోంటే నేను గుడికి వెళ్లేసరికి చైతన్య మంటపం మెట్లమీద కూర్చుని దూరంగా దిగువన పారుతోన్న గోదావరి వయిపు దీర్ఘంగా చూస్తూ, ఏదో ఆలోచిస్తూ దిగులుగా కనిపించాడు.

నేను దగ్గరికి వెళ్లి, ఆ రోజు ప్రయాణమవుతున్న విషయాన్ని చెప్పేసరికి క్షణంపాటు అతడి ముఖంలో కనిపించిన బాధ నాకు వర్ణించడానికి వీలుకానంత ఆనందం కలిగించింది.

తర్వాత మరో పది నిమిషాలు మాట్లాడి "ఉత్తరాలు వ్రాస్తుంటాను. నువ్వూ వ్రాయాలిసుమా" అంటుంటే దూరంగా చైతన్య తండ్రి రావడం కనిపించి నేను చైతన్యకి దూరంగా జరిగాను.

## తాబేలు స్కేటింగ్



లండన్ జూలోని ఓ తాబేలు కాళ్లకి ఆర్థ్రిటిస్ (కీళ్లనొప్పులు) వచ్చి నడవలేక అనారోగ్యంతో బాధపడుతుంటే, అక్కడ పనిచేసే బ్రియన్ అనే వ్యక్తి దాని అడుగు భాగంలో స్కేటింగ్ బోర్డుఒకదాన్ని అమర్చాడు. ఇప్పుడు ప్రపంచంలో అతి వేగంగా కదిలే తాబేలు అదే అయి కూర్చుంది. ఎక్సర్‌సైజ్ తిరిగి మొదలవడంతో బరువుకూడా పెరిగింది. ఈ తాబేలుని బ్రిటిష్ 1972లో బహుమతిగా ఇవ్వబడింది. దీనిపేరు విండ్‌సర్.

— దావులూరి సురేంద్ర

తర్వాత హాస్టల్‌కి వెళ్లానేగానీ, కొన్నిరో జులవరకూ నేను చైతన్య కౌగిలి తాలూకు మత్తులోంచి కోలుకోలేకపోయాను.

"నా మనసుమెచ్చినవాడు, నా రేదు నెలరేడు!" అంటూ ఏవో కవితలు వ్రాసు కునేదాన్ని. వాటిలో కొన్నింటిని చైతన్యకి వ్రాసే ఉత్తరాల్లో కోట్ చేసేదాన్ని నా పరిస్థితి ఎలా అర్థమయిందో మాలతికి... ఓరోజు చెప్పింది "చైతన్యని మరచిపోవే" అని.

నేను సమాధానం చెప్పలేదు. ఆ తర్వాత ఆ ప్రస్తావన మళ్లీ రాకుండా జాగ్రత్తపడ్డాను. అంతలో నాకు ఇంటినుండి అమ్మ వ్రాసిన ఉత్తరం అందింది. "వచ్చే వేసవి సెలవులకి చదువయిపోతుంది. కాబట్టి నాన్నగారు ఆ సమయానికి పెళ్లిచేసే ఆలోచనలో వున్నార ని" దాని సారాంశం.

అమ్మ ఆలోచన నాకర్థమయింది. ఒకవి ధంగా ఆ ఉత్తరం నాకు హెచ్చరిక! సలక్షణంగా మేం చూసిన సంబంధమే చేసుకోవాలి. ఎలాంటి ప్రేమ వ్యవహారాల్లో నూ తల దూర్చవద్దని ముందుసూచన!

ఏం చేయాలో పాలుపోని నా పరిస్థితి మరో నెలరోజుల్లో ఒకానొక దురదృష్టకరమై న విషయంలో ఓ కొలిక్కి వచ్చింది.

అది మాలతి తండ్రి మరణించారన్న వార్త!

అప్పటివరకూ మాలతి ఏడుస్తుండగా నేనెన్నడూ చూడలేదు. ఆమె వెంటనే వాళ్ల ఊరికి బయలుదేరుతోంటే, వాళ్ల కుటుంబ ంతో నాకున్న అనుబంధానికి నేనూ ఆమెను అనుసరించాను.

అయితే అక్కడ మాలతి తండ్రి కాయాన్ని చూసినప్పుడగానీ, వాళ్లంతా రో దిస్తుంటేగానీ నాకేమీ అనిపించలేదు.

స్థితప్రజ్ఞత అంటే ఇదే అయి వుంటుం దని సరిపుచ్చుకున్నాను.

అయితే నా మనసంతా చైతన్యని కలుసు కోవడం మీదే లగ్నమై వుండడంతో రెండు రోజుల తర్వాత గుడికి బయలుదేరాను. అక్కడ చైతన్యతో మాట్లాడుతోంటే, అన ంకల్పితంగా అమ్మ వ్రాసిన ఉత్తరం గుర్తొచ్చి , మాటల సందర్భంలో "నన్ను పెళ్లిచేసుకు ంటావా" అనడిగాను, అతడి ముగ్ధమోహన రూపానికి పరవశించిపోతూ.

అతడితో .నాకున్న అంతటి శారీరక సాంగత్యం తర్వాతకూడా అదేం ప్రశ్నో నాకే అర్థంకాలేదు. అలాంటి ప్రశ్న ఊహిం చలేదో లేక అదేం ప్రశ్న అన్న ఆలోచనలో నో చైతన్య నిమిషంపాటు మౌనం వహించి

"రేపు సాయంత్రంవరకూ నాకు టైమి వ్వు సుప్రజా వాన్నగార్ని వప్పించి చెపుతాను " అన్నాడు.

చైతన్య తండ్రి ఎలాగూ అభ్యంతరం చెప్పడు. ఎటొచ్చీ ఏదైనా వుంటే నావైపును ండే వుండాలి — అది జరగనివని.

చావైనా చస్తానుగానీ, చైతన్యని పొందకు ండా జీవించే ప్రసక్తే లేదు.

తర్వాత మాలతి ఇంటికి వెళ్లేసరికి పిడుగులాంటి వార్త వినవలసి వస్తుందని నేనూహించలేదు.

అంతవరకూ లక్షాధికారి అనుకుంటున్న మాలతి తండ్రి అప్పుల నిప్పుల్లో దూకి చనిపోయాడన్న వెలుగులోకొచ్చిన వార్తది!

తన వయసుకి భరించలేని విషయం కావడంవలన కావచ్చు... మాలతి చిత్రమైన వేదాంతంలోకి జారిపోయింది. ఇప్పుడామె బాధపడడంలేదు.

ఏదీ సత్యంకాదు. ఎలా జరిగేది అలా జరుగుతుంది'' అన్నట్టు ప్రవర్తిస్తోంది. అలాంటి పరిస్థితిలోకూడా ''ఎందుకే చైతన్యని మాటిమాటికీ కలవడం — ప్రేమిస్తున్నావా. .. పెళ్ళిచేసుకుంటావా'' అని అడిగేసరికి రేపు సాయంత్రం లోగా, ఏ విషయమూ తేలిపోతుంది అంటూ విషయం మొత్తం క్లుప్తంగా చెప్పాను.

మాలతి క్షణంపాటు నా కళ్ళలోకి చూసి ''అందాన్ని కొరుక్కుతినాలనుకుంటున్నావా'' అంది.

ఎందుకో ఆ మాటలు నన్ను బాగా కదిలించినయ్.

''ఏంటే నువ్వు మాట్లాడుతోంది''

''అవును సుప్రజా... అందం అన్నం పెట్టదు! ప్రాక్టికల్‌గా ఆలోచిస్తే అతడు నిన్నే విధంగా పోషించగలుగుతాడు. ఇప్పుడు నా పరిస్థితే చూడు. నిన్నటివరకూ ఆగర్భ శ్రీమంతురాల్ని. ఇప్పుడు... కనీసం కాలేజ్ ఫీజ్ కట్టడానికి కూడా మా దగ్గర డబ్బులేదు. ఇప్పుడు చైతన్య అందం నిన్ను ఆకర్షించి వుండవచ్చుగాక. కానీ డబ్బు విలువేంటో నీకు తర్వాత అర్థమవుతుంది!''


మాలతి మాటలకి, ఆమె ప్రస్తుతం ఉన్న పరిస్థితి తిరుగులేని సాక్ష్యంగా కనిపిస్తోంటే నా ఆలోచనలు కొత్త కోణంలో లాజికల్‌గా సాగడం అపారంభమయింది.

అంతే... ఏదో గొప్ప ప్రకాశమైన వెలుగు నా చుట్టూ విచ్చుకున్నట్టయింది.

సరిగ్గా ఆ వెలుగే... తర్కబద్ధమైన ఆ ఆలోచనే ప్రేమకి శత్రువు!

ప్రేమ ఎప్పుడూ అంధకారంలోనే ప్రకాశిస్తుంది!

వెలుగు చూస్తే అది భ్రష్టుపడుతుంది!



ఆ రాత్రి మరి నాకు నిద్రపట్టలేదు. ఎప్పుడు తెల్లవారుతుందా ఎప్పుడెప్పుడు ఆ ఊరు విడిచి వెళ్లిపోదామా అన్నదొక్కటే అప్పటి నా ఆలోచన — మాలతి హితబోధ చేయకపోతే నా జీవితం, చైతన్య దర్శిదంలో నే ఊడిగమైపోయి వుండేది అనుకుంటూ ఆ రాత్రి గడిపాను.

మర్నాడు ఉదయమే మాలతితో చెప్పి వచ్చేశాను. మరో విధంగా చెప్పుకుంటే చైతన్యతో చెప్పకుండా పారిపోయాను.

తర్వాత ఏడాదిన్నర గడిచేసరికి చదువు పూర్తయింది. ఆ వెంటనే పెళ్లిజరిగిపోయింది.

ఇంతకాలంలో నాకు మరెప్పుడూ చైతన్య గుర్తుకు రాలేదు.

ఇంక ఎప్పుడూ రాడనే అనుకున్నాను... నాకు తొలి రాత్రి ఏర్పాట్లు జరిగేవరకూ!

నేను కట్టుకున్నవాడు... అగ్నిసాక్షిగా భర్తయినవాడు మా ఫస్ట్‌నైట్‌కి మరో దేనితోనో కులుకుతూ

"ఫస్ట్‌నైట్‌కి ఇప్పుడొచ్చిన తొందరేమీ లేదు. అది నా పెరట్లో జామచెట్టు పాండి" అంటూ మా వాళ్లని తరిమేసినప్పుడు... అప్పుడు గుర్తొచ్చాడు చైతన్య మళ్లీ!

మా 'ఆయన' తర్వాతేవాడో పీలుచేసుకుని వచ్చి నన్ను తల్లిని చేసి వెళ్లిపోయాడు. వాతోనే వుండొచ్చుకదా అని ప్రాధేయపడితే "కడుపుతో వున్న ఆడదాన్ని చూడ్డం నాకసహ్యం" అన్నాడు.

మళ్లీ ఎప్పుడో ఏడాది తర్వాత వచ్చాడు. మళ్లీ తల్లిని చేసి వెళ్లిపోయాడు.

అతడితో విడిపోవాలనే నిశ్చయించుకున్నాను. అలా అనుకున్న ప్రతిసారీ నాకు చైతన్యమీద ప్రేమ పొంగి పొంగి పొరలేది. మళ్లీ ఎప్పటికయినా అతన్ని చూడగలనా అన్న ఆలోచన మాలతి పెళ్లి పిలుపుతో రెక్కలు విప్పుకున్నట్టయింది.

అక్కడికి వెళ్లానేగానీ ఎప్పుడు చైతన్యని కలుస్తానా అన్న ఆలోచనతో మనసు సుడి తిరిగి పోతోంటే, పెళ్లికొచ్చిన చైతన్య చెల్లెలు సురేఖ చెప్పింది, చైతన్యకి ఆర్నెల్ల క్రితమే పెళ్లయిందని —

ఎందుకో అర్థంకాకుండా మనసు కలుక్కుమంది నాకు.

చైతన్య భార్య ఎలా వుంటుందో చూడాలన్న తపనతో మర్నాడు అతని ఇంటికి వెళ్లినప్పుడు పడక గదిలోంచి మాటలు వినిపించి ఆగాను.

మంత్రాలు చదివీ చదివీ ఆ ప్రకంపనకి మధురమైన గొంతు అది! కానీ అందులో ఆర్తి నన్ను బాధించింది.

"భగవంతుడు మనకి వరాలు ఇవ్వాలనే అనుకుంటాడు లలితా... కానీ మనం చేసుకున్నపాపాలే ఆయన సంకల్పానికి అడ్డు తగులుతుంటాయి" అంటున్నాడు. తన గర్భదర్శిదానికి బాధపడుతూ.

నాకెందుకో సూటిగా వాళ్ల ముందుకు వెళ్లాలనిపించక ఓరగా ఉన్న తలుపు పక్కనుండి లోపలికి చూశాను.

చైతన్య ఆమెని పాదిని పట్టుకుని వున్నాడు.

అతడి లలిత లలితమైన కౌగిలిలో తుమ్మ మొద్దులా వున్న ఆమెని చూసి నాకు రోతకలిగింది. చైతన్యలాంటి మోహన

రూపానికి ఈ తుమ్మ మొద్దా భార్య?

కానీ ఆ క్షణంలో నాకో గొప్ప నగ్నసత్యం తెలిసినట్టయింది.

అప్పటివరకూ కవిత్వం రాయడం, చిత్రలేఖనం... ఇలాంటివే కళలనుకునే దాన్ని నేను. కానీ వీటన్నింటికంటేకూడా కట్టుకున్న భార్యని ప్రేమించగలగడం ఎంతో గొప్ప కళ అని తెలుసుకున్న సత్యం అది!

అప్పుడే కళ్లు తెరిచిన చైతన్య చాటుగా చూస్తున్న నన్ను చూశాడు. అతడు నన్ను చూసి ఆశ్చర్యపోతాడనుకున్నాను.

అతడిలో ఎలాంటి చర్యా లేదు.

కాసేపు చూసి నాకేం చేయాలో తోచక వెనుదిరిగి వచ్చేశాను.

జీవితంలో ఒకసారి పోగొట్టుకున్నదేదీ తిరిగి రాదన్న నిజం జీర్ణమవుతోంటే నిర్లిప్తంగా ఆ ఊరు విడిచి వచ్చేశాను.

ఇక్కడ నాకు కావాల్సినంత ఏకాంతం, మానసికంగా... శారీరకంగా! 'ఆయన' నా దగ్గరికి కనీసం నా జీతం రాళ్లకోసంకూడా రావడం మానేశాడు. నేను రావాలనీ కోరుకోలేదు.

మాలతి ఉత్తరాలు రాస్తూనేవుంది. వాటిలో ఎప్పటికప్పుడు రమ్మని బతిమాలుతూనే వుంది.

అది రొటీనే. కానీ రొటీన్‌కాని ఉత్తరం ఒకటి మాలతినుండి అందింది నాకు. అందులోని విషయానికి నాక్కలిగిన ఆవేశం అప్పటివరకూ మునుపెన్నడూ కలగనిది.

నా దురదృష్టానికీ, జీవితంలో నేను తీసుకున్న నిర్ణయం నాక్కలిగిస్తున్న అశాంతికీ, ఒంటరితనానికీ కుమిలి కుమిలి ఏడ్చుకున్నాను.

అమెరికాలో సెటిలైన ఓ కోనసీమ యువకుడు, అక్కడున్న హిందువులకి సత్యనారాయణ వ్రతం చేయడానికి ఎవరూ దొరకక చైతన్యని అమెరికా తీసుకువెళ్లాడన్న విషయం అది!

## జాగ్రత్తలు

"ఆపరేషన్ చేసేటప్పుడు మీరు తగు జాగ్రత్తలు తీసుకుంటారనుకుంటా డాక్టర్"

"అవును! ఆపరేషన్ పరికరాలు ముట్టుకున్నప్పుడు ఎప్పుడూ నా చేతికి చిన్న గాయంకూడా అవలేదు తెలుసా!"

—ఎం.వి.కిరణ్ కుమార్ (విజయవాడ)



ఇది జరిగి రెండేళ్లయినా ఆ విషయం ఇప్పటివరకూ మాలతి నాకెందుకు వ్రాయలేదో అర్థంకాలేదు.

''స్టేట్స్‌లో సెటిలైన హిందువులకి సత్యనారాయణ వ్రతం చేయించే పూజారంటే ఏమిటి? అక్కడివాళ్లు చైతన్యకి డాలర్లతో బ్రహ్మరథం పట్టారు. అక్కడున్న వెంకటేశ్వరస్వామి గుడిలో పూజారిగా పెట్టారు. అంతే ఏడాది తిరగకుండా చైతన్య కారు కొనుక్కున్నాడు. ఇక్కడున్న తన తండ్రికి ఓ కారు కొనిచ్చాడు. పాత పెంకుటిల్లు కొట్టించేసి ఆ స్థానే పెద్ద మేడ కట్టిస్తున్నాడు ... ఊరు ఊరంతా చైతన్య ఎంత ప్రయోజకుడో అవిరామంగా చెప్పుకుంటున్నారు. త్వరలోనే గృహప్రవేశానికి చైతన్య వస్తున్నాడు. ఇదే అతదు మన దేశానికి ఆఖరిసారి రావడం'' అంటూ కాజువల్‌గా మాలతి వ్రాసిన ఉత్తరం చదివేకొద్దీ నా హృదయం భగ్గుమంటోంది.

ఇప్పుడు... ఇప్పుడు నిజంగా నేను జీవితంలో ఓడిపోయాను. అన్నీ కోల్పోయాము అన్న బాధ నన్ను కుదిపి కుదిపేసింది.

ఒక్కసారి కలవాలి... చైతన్యని ఒక్కసారి చూడాలి. ఒక్కసారి మాట్లాడాలి. అందుకే చైతన్య వచ్చిన వెంటనే నాకు ఉత్తరం వ్రాయమని మాలతికి వ్రాశాను.

ఆ ఉత్తరం అందుకునే నేను బయలుదేరింది.

పడవ రేవు చేరుకునేవరకు గతం నన్ను ఊపేస్తూనే వుంది. గుర్రబ్బండిలో వెళ్తోంటే దారిలో చైతన్య కట్టించుకున్న కొత్త ఇల్లు, ఇంటిముందు కారూ కనిపించి, అతదు కనిపిస్తాడేమో అని ఆశగా చూశాను. చైతన్య భార్య లలిత మాత్రం పట్టుచీరెలో వుండి ఎవరికో పనులు పురమాయిస్తోంది. చైతన్యని కలవాలంటే పూర్వం మాదిరి గుడికి కూడా రాడు. ఎలా అనుకుంటూ మాలతి ఇంటికి చేరుకునేసరికి అక్కడ చైతన్య చెల్లెలు కనిపించి, పోతున్న ప్రాణం తిరిగి పోసుకున్నట్టయింది. ఆమెని పక్కకు తీసుకువెళ్లి ''ఎలాగైనా మీ అన్నయ్యని సాయంత్రం కొండమీది గుడికి నేను రమ్మనాన్నని చెప్పవా'' అంటూ బతిమాలుతోంటే అందులో అంత ప్రాధేయపడాల్సిందేముందో అర్థంకాని ఆ అమాయకురాలు సరే అంటూ వెళ్లిపోయింది.

గుడివెనుకవైపు ప్రాంగణంలో పొట్టిగా వుండే గోడకి ఆనుకని దూరంగా కొండ కింద పారుతోన్న గోదారివైపు నిర్లిప్తంగా చూస్తూ నిలబడ్డాను నేను. నిర్లిప్తతత తప్ప నా జీవితంలో ఏం మిగిలిందన్న ఆలోచన తప్ప మరే ఆలోచనా సాసగని మానసిక స్థితి! దూరంగా సూర్యుదు అస్తమిస్తూ మిగిల్చిపోతున్న ఆకరి కిరణాలు గోదారి అలలమీద రెపరెపలాదుతున్నాయి. వాటిమీద ఒక గూదు పడవ నా ఆలోచనలంత మందంగా సాగుతోంది. అంతలో అదుగుల చప్పుదు విని పక్కకి తిరిగి చూస్తే చైతన్య వస్తూ కనిపించేదు. పట్టు చుడీదార్‌లో ప్రకాశించిపోతున్న చైతన్య పూర్వం కంటే రెట్టింపైన సౌందర్యంతో మెరిసిపోతున్నాడు.

ఈ జీవితానికి మరి అందులోనే చందమామ అన్న ఆలోచనకి మనసంతా బరువు

గా అనిపించి కన్నెప్పల కింద చిప్పిల్లుతున్న నీటికి చప్పున ముఖం పక్కకితిప్పుకున్నాను. అతడీక్షణంలో జీవితంలో అన్నీ కోల్పోయి నా దగ్గరికొచ్చేస్తే ఎంత బావుండునన్న భావన క్షణంపాటు నన్ను నేను తిట్టుకున్నాను. మనిషి సాడిస్టిక్ ఆలోచనకి అది పరాకాష్ఠ!

చైతన్య నా పక్కకొచ్చి నిలబడి గోదారివైపు చూస్తున్నాడు. నన్ను నేను సమదాయించుకుని, అతడివైపు చూస్తే, జీవితంలో సాధించిన కొత్త విజయంతో అతడి కళ్లు మిలమిలా మెరిసిపోతున్నాయి.

అతడిలో కనిపిస్తున్న హుందాతనం చూస్తోంటే బంగారానికి తావి అబ్బడమంటే ఏంటో అర్థమవుతోంది.

చాలాసేపటివరకూ మేం మాట్లాడుకోలేదు.

చివరికి అతనే అన్నాడు. "ఎందుకు పిలిచేవు" అని.

అతడలా అడిగేసరికిగానీ నాకు తెలిసిరాలేదు. అవును...

అతన్ని ఎందుకు పిలిచేను... అతడు మెరికానుండి వస్తున్నాడంటే రెక్కలుగట్టుకుని ఎందుకీ ఊరొచ్చాను.

అవును ఎందుకు?

ఏమో నాకు కారణం అందడంలేదు. జీవితంలో చాలా విషయాలకి కారణం దొరికదేమో.

నాకేం చెప్పాలో తోచక "స్టేట్స్‌కి ఎప్పుడు వెళ్తున్నావు" అనిమాత్రం అనగలిగాను.

"వచ్చే గురువారం"

"ఇంక మళ్లీ ఇండియా రావటగా — నాకు చెప్పకుండానే వెళ్లిపోవాలనుకున్నావా?"

అతడు క్షణంపాటు నావైపు దృష్టి మళ్లించాడు.

"వెళ్లేముందు నీకు చెప్పే వెళ్తాను లలితా, సారీ సుప్రజా" అని క్షణం దాగి, నీకు చెప్పకుండా మాత్రం పారిపోను"

## సినిమాలు!



హాలీవుడ్‌లోని ప్రముఖ ఫిలిం సంస్థ (పేరామౌంట్) ఇప్పటికి మూడువేల చిత్రాలను నిర్మించింది! ఎడాల్ఫ్ జుకోర్ అనే హంగరీ దేశస్థుడు ఆ సంస్థను నెలకొల్పాడు. *81* సంవత్సరాల వయస్సుగల ఈ కంపెనీ 'ఎలిఫెంట్‌మాన్', 'ప్రైవ్ ఆఫ్ ఎలెగ్స్రోగాడ్' 'విప్లవ్ అండ్ అన్‌టచబుల్స్', 'ది టెన్ కమాండ్‌మెంట్స్' వంటి చిత్రాలను నిర్మించింది. మూడువేల చిత్రాలను నిర్మించిన 'పేరామౌంట్' సంస్థ ఎంత ఘనమైందోగదా!

— కొడిమెల శ్రీరామమూర్తి

అంటుంటే అందులో వున్న దెప్పిపొడుపుకు నా మనసు చివుక్కుమంది.

నా ఫీలింగ్స్‌తో పనిలేనట్టూ అతడు చెప్పుకుంటూ పోతున్నాడు.

''ఎందుకంటే నీకు కృతజ్ఞత చెప్పుకోవలసిన అవసరం నాకుంది. నాకు స్ఫూర్తికూడా నువ్వేకదా'' అంటుంటే నేను విచిత్రంగా నూ అంతకు మించి ఆనందగానూ అతడివైపు చూశాను.

''డబ్బు విలువేంటో చెప్పి, దానికోసం భూమికి అవతలవైపుకు వెళ్లయినా సరే సంపాదించాలన్న జ్ఞానోదయం కలిగించినదానివి. నీకు కృతజ్ఞత చెప్పుకోకుండా ఎలా వుండగలను''

అతడి మాటలు కమ్చీలో కొట్టినట్టు తగులుతున్నాయి నాకు.

''డబ్బుతో ఏదైనా సాధించవచ్చు. ఏదైనా కొనుక్కోవచ్చు. ఆకరికి ప్రేమకూడా — అన్న నగ్నసత్యాన్ని తెలియజెప్పిన నీకంటే స్ఫూర్తి నాకింకెవరు?''

నా చెంపలమీద కదుతున్న పాయలు అతడి మనసును మార్చలేకపోతున్నాయి. అయినా ఎందుకు మార్చాలి... ఇంతదూరం చైతన్యని చూడాలని నేనెందుకు రావాలి... అసలు నేనెందుకొచ్చాను.

''నీ భార్యనాదిలేయ్ — నన్ను కట్టుకో'' అని చెప్పడానికా — నా జీవితం సవ్యంగావుంటే నేనిలా చైతన్యకోసం వచ్చేదానినా — అసలు ప్రేమలో తర్కం ఎందుకు లోపిస్తుంది.

అవును ప్రేమ తర్కానికి లొంగదు!

తర్కం తలెత్తినప్పుడు ప్రేమ మిగలదు.

దూరంగా చిరిగిపోయిన తెరచాపతో ఓ పడవ రేవుకు చేరలేక అవస్థ పడుతోంది.

క్రమంగా వెలుగుపోయి చీకటి ఆవరించుకోవడం ప్రారంభమయింది.

''నేను వెళ్తాను'' అన్న మాటలకి తల తిప్పి చూడలేదు నేను. చైతన్య మరో క్షణం ఆగి, ఏదో బలమైన నిర్ణయం తీసుకున్నట్టూ నిట్టూర్చి వెళ్లిపోయాడు.

ప్రపంచంలోని ఒంటరితనమంతా ఒక్కచోట పోగై నన్నావరించుకున్నట్టయింది.

అయ్యో చైతన్య వెళ్లిపోతున్నాడు. నా చైతన్య వెళ్లిపోతునాన్నడు. అతడిని ఎవరూ ఆపరేం?

నేనిన్నాళ్లూ కొలిచిన ఏ దేవుడూ అతడ్ని నా దగ్గరికి చేర్చలేదన్న నిజం నాకు అర్థమవుతుంటే అక్కడే ఆ చీకట్లోనే, ఆ ఏకాంతంలోనే మోకాళ్లమీద కూలబడి వెక్కి వెక్కి ఏడుస్తున్నాను.

ఒక తప్పు — ఒక దుఃఖం ఒక నిర్ణయం ఒక మనసు ఏది? ప్రపంచంలో ఏ శక్తి మనిషికింత వేదనని కలిగిస్తోంది?

అదే ప్రశ్న... నాలో సన్నగా మొలకెత్తిన అదే ప్రశ్న.

క్షణాల్లో బ్రహ్మాండమంత పెద్దగా ఎదిగి నిలదీస్తున్నట్లుగా అనిపించింది. అవును.... ప్రపంచంలో ఏ శక్తి మనిషికింత దుఃఖాన్ని కలిగిస్తోంది? నా చుట్టూ పేరుకున్న అధికారంలోంచి, విశ్వబ్దంలోంచి, నా అనంతమైన ఒంటరితనంలోంచి... అప్పుడు... ఆ క్షణంలో ఒకానొక మెరుపు... అనంత దిగంతాల్నీ



ఈ నందీవి[గహాన్ని మాచమూర్తి అనే శిల్పి, పాపనాగేశ్వరస్వామి ఆలయానికి రెండు ఫర్లాంగుల దూరాన చెక్కడం జరిగినది. నంది మెడలోని చిరుగంటలమాల, పెనుగంటల సింహతలాటపు పట్టిక, గిట్టల తీరు, నందీశ్వరుని శయనా శీవి ఆశ్చర్యాన్ని కలిగించేలా ఏకశిలలో మలచబడినది.

రామోజీ అనే శిల్పకారుడు తన శిష్యగణంతో ఇక్కడ మార్కండేయ చరిత్ర గంగావతరణం, త్రిపురాసుర సంహారం ఇత్యాది పురాణ గాథలను హృద్యంగా చిత్రీకరించాడు. కళ్యాణ మంటపం స్తంభాలపై ఇంద్ర, అగ్ని, యమ, నిఋతి, వరుణ, వాయు, కుబేరాది అపర దిక్పాలకుల విగ్రహాలను అలంకరించారు. ఈ మంటపంలోనే బత్తినాచార్యుడనే శిల్పి విశ్వకర్మ శిల్పాన్ని చెక్కాడు. మంటపంలోని స్తంభాలపై మద్దెల, తుంబురుడి వీణ, సూర్యుడు, నాదస్వరం వాయించే శిల్పాలు, శివతాండవ నృత్యం అద్భుతంగా మలిచారు.

ఈ మంటపంలో అంతరిక్ష స్తంభాలు నేలకు ఆనకపోవడం అద్భుత ప్రక్రియ. ఒకప్పుడు ఈ రాతి స్తంభాలు ఎటువైపు త్రిప్పితే అటు తిరిగేవి. కానీ ప్రస్తుతం అలా తిరగడంలేదు. ఈ స్తంభాల క్రింద అటునుండి ఇటువైపుకు దినపత్రికగానీ, మనం ధరించిన చొక్కాగానీ తీసుకుని రావచ్చు. అనగా ఈ స్తంభాలు నేలకు ఆనలేదనడానికి ఇదే సాక్ష్యం. ఈ సంఘటన అప్పటి శిల్పుల వాస్తు శాస్త్ర ప్రావీణ్యాన్ని చాటిచెబుతున్నది. అసంపూర్తిగానే ముగిసిన లేపాక్షి శిల్ప నిర్మాణంలో ఎన్నో అద్భుత కళా ఖండాలున్నాయి. ఆ నిర్మాణమే పూర్తయితే ఇంకా ఎన్ని అద్భుతాలు మనకు తారసపడేవో. లేపాక్షి శిల్ప సంపదను చూచి కన్నులు చమరని కళాపిపాసులు వుండరన్నా అతిశయోక్తి కాదు. శిల్పులు తాము భోజనం చేయడం కొరకు రాతిలోనే విస్తళ్లను చెక్కుకున్నారు. వాటిలోనే భోజనం చేసేవారు. ఈ దృశ్యం చూస్తే శిల్పుల కార్యదీక్ష మనకు ఇట్టే అర్థమవుతుంది. తప్పక దర్శించవలసిన క్షేత్రం లేపాక్షి. ●